## లయబద్ధంగా..



మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న ఆలిండియా క్రాఫ్ట్స్ మేళాలో భాగంగా శనివారం పలువురు కళాకారుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. తంజావురు వారి సౌజన్యంతో రాజస్థానీ జానపద నృత్యం, కల్బేలియా, తమిళనాడుకు చెందిన జానపద నృత్యం కర్గం, కావడి, తప్పటం వంటి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

*-మాదాపూర్, డిసెంబర్ 30*

## చిన్నారులు అదరగొట్టారు..



జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో ప్రతిభా దర్శన్ పేరుతో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం దేశంలోని విభిన్న ప్రాంతాలకు చెందిన సంస్కృతీ సాంప్రదాయాలను, వస్త్రధారణను, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా చిన్నారులు ప్రదర్శించిన నృత్య రూపకాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో చిన్నతనం నుంచే దేశంలోని భిన్న సంస్కృతులను పరిచయం చేయడంతో పాటు వారిలోని ప్రతిభకు మెరుగులు దిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటామని ప్రిన్సిపాల్ కాంచన వల్లి తెలిపారు.

*- బంజారాహిల్స్, డిసెంబర్ 30*

## ట్రెడిషనల్‌గా..



దిల్‌సుఖ్‌నగర్‌లోని అవంతి పీజీ కళాశాలలో శనివారం నిర్వహించిన ట్రెడిషనల్ డే వేడుకలు ఆకట్టుకున్నాయి. తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు సంబంధించిన సాంప్రదాయ దుస్తులను ధరించిన విద్యార్థులు.. వాటి విశిష్టతను తెలియజేశారు.

*-మలక్‌పేట, డిసెంబర్ 30*

## ఉత్సాహంగా..ఉల్లాసంగా..



జేఎన్‌టీయూలో శనివారం జరిగిన ఫ్రెషర్స్ డే వేడుకలు ఉత్సాహంగా..ఉల్లాసంగా జరిగాయి. విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి వీసీ కట్టా నర్సింహారెడ్డి, రెక్టార్ గోవర్ధన్, రిజిస్ట్రార్ మంజూర్ హుస్సేన్, కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి తదితరులు హాజరయ్యారు.

*-కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 30*



శనివారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రులు నారాయణస్వామి, వైద్యలింగం తదితరులు



మేజర్ జనరల్ రాకేశ్ మనోచా



బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధూ



సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఇతర నేతలు



## ఆర్ట్ ఫర్ లిటిల్ హార్ట్స్

**చిన్నారుల చికిత్స కోసం రోటరీ క్లబ్ ఆర్ట్ వేలం.. రూ.30 లక్షలకు పైగా సమీకరణ**

సిటీబ్యూరో: ఆర్ట్ ఫర్ లిటిల్ హార్ట్స్ పేరుతో చిన్నారుల గుండె చికిత్స కోసం రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ ఆధ్వర్యంలో ఆర్ట్ వేలం కార్యక్రమాన్ని నిర్వహించారు. పసి హృదయాల కోసం రూ. 30 లక్షలకు పైగా సమీకరించారు. ఆర్ట్ వేలం కార్యక్రమాన్ని రోటరీ డిస్ట్రిక్ట్ 3150 సహకారంతో జూబ్లీహిల్స్‌లోని రోడ్డు నంబర్ 45లో శనివారం నిర్వహించారు. ఆర్ట్ వేలంలో జతిన్‌దాస్, ఆదిమూలన్, భాస్కర్, విజయ్ కుమార్ వంటి ప్రముఖ కళాకారుల నుంచి 120కి పైగా ప్రత్యేకమైన కళాఖండాలు ప్రదర్శించారు. జూబ్లీహిల్స్‌లోని రోడ్డు నంబర్ 45లోని బే విండోలో ఆర్ట్ వేలంతో పాటు ప్రదర్శన జనవరి 31 వరకు కొనసాగనున్నట్లు రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఉదయ్ పిలానీ తెలిపారు. ఆర్ట్ వేలానికి విజయ్‌కుమార్, లక్ష్మణ్ ఏలే, ఆదిమూలన్ వంటి ప్రఖ్యాత కళాకారుల మద్దతు మరువలేనిదని పిలానీ పేర్కొన్నారు.

## పకడ్బందీగా నుమాయిష్

*మంత్రి శ్రీధర్‌బాబు*




బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

అబిడ్స్, డిసెంబర్ 30: నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో జనవరి 1 నుంచి నిర్వహించనున్న అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఎగ్జిబిషన్ మైదానంలోని గాంధీసెంటినరీ హాల్‌లో ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షులు వనం సత్యేందర్, కార్యదర్శి హనుమంత్‌రావు, కోశాధికారి రాజేందర్‌కుమార్, పబ్లిసిటీ కన్వీనర్ జీవీ రంగారెడ్డి, జాయింట్ సెక్రటరీ చరణ్ జిత్‌సింగ్, ఉస్మానియా పట్టభద్రుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ గోపాల చారిలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని వెల్లడించారు. 400 స్టాళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షులు వనం సత్యేంద్ర, ఎకనామిక్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. కాగా, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా, మేడ్చల్ జిల్లా ప్రజాపాలన సమీక్ష సమావేశానికి మంత్రి శ్రీధర్‌బాబు హాజరయ్యారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని తీసుకొచ్చిందన్నారు.

## బల్దియాలో ఉద్యోగుల పదవీ విరమణ




జీహెచ్‌ఎంసీ వివిధ హోదాల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన పలువురు ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. శనివారం అడిషనల్ కమిషనర్ సరోజ, లేబర్ సెక్షన్ పర్సనల్ ఆఫీసర్ విజయ భాస్కర్‌రెడ్డి, సీపీ ఆర్వో మహమ్మద్ ముర్తుజా అలీలు పదవీ విరమణ పొందిన 12 మంది సిబ్బందిని జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలోని పన్వర్‌హాల్‌లో ఘనంగా సన్మానించారు.

*- సిటీబ్యూరో, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ)*

## నైపుణ్యాలు ప్రదర్శించి..





జూబ్లీహిల్స్, డిసెంబర్ 30: యూసుఫ్‌గూడలోని తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ ప్రథమ పటాలంలో శనివారం ఆర్మ్‌డ్ రిజర్వ్ టీఎస్ఎస్‌పీ సిబ్బందికి క్రోమేగా ట్రైనింగ్ వాలిడిక్టరీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఫస్ట్ బెటాలియన్‌లో నాలుగు వారాల పాటు శిక్షణ పొందిన సిబ్బంది ముగింపు కార్యక్రమంలో యుద్ధ నైపుణ్యాలు ప్రదర్శించి ప్రత్యేక విన్యాసాలు చేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ మురళీకృష్ణ శిక్షణ పూర్తి చేసుకున్న సిబ్బందికి సర్టిఫికెట్లు ప్రదానం చేసి వారిని అభినందించారు.